జాతీయ తెలుగు దినపత్రిక
NIZAMABAD EDITION
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | సోమవారం 25 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 111 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528





# అగ్ని గుండంలా ఉమ్మడి జిల్లా



**రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు**

**ఇప్పటికే రెడ్అలర్ట్ ప్రకటించిన ప్రభుత్వం**

**జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్న వైద్యులు**

**ఖలీల్‌వాడి**

ఉమ్మడి జిల్లా నిప్పుల కొలిమిలా మారింది. భానుడు అగ్ని గుండంలా మారి నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం నుంచే భానుడు భగభగ మంటున్నాడు. దీంతో బయటికి వెళ్లాలంటేనే జనం జంకుతున్నారు. ఎండవేడిమికి తట్టుకోలేక రోజంతా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఒక్కసారిగా పెరిగిన ఎండ తీవ్రతకు బెంబేలెత్తుతున్నారు. పలు మండలాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రతి ఇంట్లో ఫ్యాన్లు, ఏసీలు, కూలర్లు 24 గంటలూ నడుస్తున్నాయి. ఇప్పటికే ఉమ్మడి జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. కొన్నిరోజులుగా ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలకుపైగా నమోదుకావడం ఆందోళనకు గురిచేస్తున్నది. వడదెబ్బ బారిన పడి ఇప్పటికే పలువురు మృత్యువాత పడగా, తాజాగా భీమ్‌గల్ మండలంలో ఓ ఉపాధి హామీ మహిళా కూలీ వడదెబ్బతో మృతి చెందింది. మండుతున్న ఎండలకు ముఖ్యంగా వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు బయటికి వెళ్లాలంటే తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. కొందరు ఎండ దెబ్బ, వడ దెబ్బ తెలియక ఆందోళన చెందుతున్నారు. ఎండదెబ్బ తగిలిన కూడా వడదెబ్బ అనుకొని కంగారు పడి సమస్యను మరింత తీవ్రతరం చేసుకొని దవాఖానలకు వెళ్తున్నారు.

**వడ దెబ్బ, ఎండ దెబ్బకు తేడాలు..**

వడ దెబ్బ అంటే ఎండ ఎక్కువగా ఉండి వేడి గాలులు వీచినప్పుడు శరీరం తట్టుకోలేక విఫలమై ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుంది. అధిక ఉష్ణోగ్రతలకు ఎక్కువగా గురి కావడం అలసటకు దారితీస్తుంది. వేడి తిమ్మిరి వడ దెబ్బకు దారితీస్తుంది. మానసిక పరిస్థితి, చెమట, వికారం, వాంతులు, ఎర్రబడిన చర్మం, తలనొప్పి వడ దెబ్బకు సూచికలు. వెంటనే వైద్యులను సంప్రదించాలి. పిల్లలు, శిశువులు, 65 ఏండ్లు పైబడిన వృద్ధులు జాగ్రత్తలు తీసుకోవాలి. వడ దెబ్బ తగిలినప్పుడు రోగిని వెంటనే చల్లని ప్రదేశాలకు తీసుకెళ్లాలి. తేలికపాటి దుస్తువులు వేయించాలి. రోగి చుట్టూ గుంపులు గుంపులుగా ఉండకూడదు.

## 5 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి




రానున్న రోజుల్లో అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా ముందస్తు ప్రణాళికతో కొనుగోలు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

3

## కరడపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాల మహోత్సవం



డప్పు సప్పుల మోతలతో మారుమోగిన గ్రామం

భక్తి పారవశ్యంలో బోనాల ఊరేగింపులు

మహిళల కోలాహలం.. యువత నృత్యాలు

గ్రామమంతా పండుగ శోభ

సంప్రదాయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన పోచమ్మ తల్లి బోనాల వేడుక

4

## మేడిపల్లి శివారులో ఘోర రోడ్డు ప్రమాదం



గాంధారి మండలం మేడిపల్లి శివారులో ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన తల్లీకొడుకులు తీవ్రంగా గాయపడ్డారు. వేగంగా వచ్చిన కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికులు, 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపల్లి హనుమాన్ నాయక్ తండాకు చెందిన గంగాసింగ్ (35), అతని తల్లి యమున (50) ద్విచక్రవాహనంపై తండా నుంచి గాంధారి మార్కెట్‌కు వెళ్తున్నారు.



# పిట్లం ఆర్య వైశ్య మండల అధ్యక్షుడిగా మంచి విజయ్ ఏకగ్రీవ ఎన్నిక



**పిట్లం (ప్రజా జ్యోతి) మే 24 :** పిట్లం మండల ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా మంచి విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన మండల ఆర్య వైశ్య సంఘ సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ చేపట్టగా, సభ్యులందరూ ఏకగ్రీవంగా మంచి విజయ్ పేరును ఆమోదించారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన విజయ్‌ను సంఘ పెద్దలు, యువకులు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంచి విజయ్ మాట్లాడుతూ ఆర్య వైశ్య సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని, సమాజ ఐక్యతకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. యువతను సంఘ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడంతో పాటు సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. సంఘ సభ్యుల సహకారంతో మండలంలో ఆర్య వైశ్యుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో సంఘ పెద్దలు మాట్లాడుతూ మంచి విజయ్ నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలంలోని ఆర్య వైశ్య సంఘ సభ్యులు, యువ నాయకులు పాల్గొన్నారు.

# రోజుకు కనీసం 12 లారీల ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలి:

అదనపు కలెక్టర్ విక్టర్





**కామారెడ్డి ప్రతినిధి మే 24. (ప్రజాజ్యోతి)** ఆదివారం మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్, లచ్చాపేట గ్రామాలను. అదనపు కలెక్టర్ విక్టర్ సందర్శించారు. అనంతరం మాచారెడ్డి గ్రామంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీపీసీ కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి (డీసీవో)తో కలిసి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. తదుపరి భిక్కనూర్‌లోని సప్తగిరి పీబీఆర్ ఇండస్ట్రీస్‌ను సందర్శించి మిల్లర్‌తో మాట్లాడి ఎలాంటి ఆలస్యం లేకుండా రోజుకు కనీసం 12 లారీల ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ధాన్యం నిల్వలు పెరగకుండా మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.
ఈ సందర్శనలో సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# మున్నూరు కాపు సదర్ సంగం నూతన కార్యవర్గం ఎన్నిక




**రామారెడ్డి మే 24 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల మున్నూరు కాపు సంఘ సభ్యులు నూతన సదర్ సంఘం కార్యవర్గాన్ని పురిమి శెట్టి మున్నూరు కాపు సంఘ భవనంలో ఆదివారం జరిగిన 14 బెడలా జనరల్ బాడీ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్నూరు సదర్ సంఘం అధ్యక్షులు గా తోటరాములు, కార్యదర్శిగా బాల్దేవ్ రాజు, గౌరవ అధ్యక్షులుగా పోగుల దశరథ్,ఉపాధ్యక్షులుగా లచ్చనోళ్ల భూమయ్య,బండి శ్రీనివాస్,కోశాధికారిగా కొట్టె లింబాద్రి,జాయింట్ సెక్రెటరీగా కడెం శివ ప్రసాద్,కార్యవర్గ సభ్యులుగా గాండ్ల రమేష్,పైడాకుల శంకర్,బీపేట రాములు,అర్గొండ రవి,నేరెళ్ల లింబాద్రి,బాలకొల్లా చిన్న బాలయ్య,బీపేట రాములు,లక్కకుల నడిపి రాజయ్య, సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షులు మాట్లాడుతూ మాజీ సంఘ సభ్యులను కలుపుకొని సంఘం యొక్క అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు,కుల సభ్యులందరికీ తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతా భావంతో సేవ చేస్తానని తెలిపారు.

# నందిపేట్ పాల్గుట్టలో ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరం.

భారీగా తరలివచ్చిన ప్రజలు.






**(ప్రజాజ్యోతి, నందిపేట్ )** నందిపేట్ మండలం పాల్గుట్టలోని కేదారేశ్వర ఆశ్రమం వద్ద ప్రతినెలా చివరి ఆదివారం నిర్వహించే ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరానికి ఈ నెల కూడా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పరిసర గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు శిబిరానికి తరలివచ్చారు. ఉదయం నుంచే ఆశ్రమం వద్ద రోగులతో రద్దీ నెలకొంది. శిబిరంలో పాల్గొన్న వైద్యులు ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించి, చూపు సమస్యలు, ముత్యబిందు వంటి వ్యాధులను గుర్తించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, శస్త్రచికిత్స అవసరమైన రోగులను ప్రత్యేకంగా ఎంపిక చేశారు. ఎంపికైన రోగులను నిర్వాహకులు ఉచితంగా హైదరాబాద్‌కు తరలించి, అక్కడ నిపుణులైన వైద్యులతో కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా శస్త్రచికిత్స అనంతరం అవసరమైన లెన్సులను కూడా పూర్తిగా ఉచితంగా అందజేస్తామని పేర్కొన్నారు. పేద మరియు వృద్ధులకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా మారిందని స్థానికులు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని ఆశ్రమ నిర్వాహకులు వెల్లడించారు

# కమ్మర్‌పల్లిలో ఘనంగా పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు







**కమ్మర్ పల్లి ( ప్రజాజ్యోతి ) మే - 24 :** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు బి.మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరిపారు. ?అనంతరం అయన మాట్లాడుతూ మహేష్ అన్న క్రమశిక్షణకు, విశ్వసనీయతకు మారుపేరు అని కొనియాడారు. పార్టీ అధికారంలో లేని కష్టకాలంలో కూడా ఆయన కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, వారిలో మానసిక స్థైర్యాన్ని నింపి, పార్టీ అధికారంలోకి రావడానికి ఎనలేని కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన సూచనలతో ముందుకు వెళ్లి పార్టీ పటిష్ఠతకు కృషి చేయాలని, అలాగే ప్రజా పాలనలో భాగమై తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, మాజీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, ఉప్లూర్ గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్, ఉప సర్పంచ్ తక్కురి శేఖర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మురళి, డీసీసీ నాయకులు తిప్పిరెడ్డి శ్రీనివాస్, తక్కురి దేవేందర్, బోనగిరి లక్ష్మణ్, బద్దం తిరుపతి రెడ్డి, సుంకరి విజయ్, బుచ్చి మల్లయ్య, కమ్మర్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గణేష్ గౌడ్, సీనియర్ నాయకులు గంగారెడ్డి, నిమ్మ ప్రసాద్, వన్నెలా రాజేశ్వర్, శివసరం గణేష్, డాక్టర్ నరేష్, శైలేందర్, అజర్, సాధుల్లా, మొకిమ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి గ్రామంలోవిఠలేశ్వర మందిరంలో అఖండ హరినామ సప్తసంతర్భంగా ప్రత్యేక పూజలు.





**కోటగిరి, మే 24, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ విఠలేశ్వర ఆలయంలో ఆలయంలో జ్యేష్ఠ అధికమాస సందర్భంగా నెలరోజుల పాటు అఖండ హరినామ సప్త నిర్వహణలో కార్యక్రమం లో ఆదివారం రోజు వడ్ల కళావతి రాములు, వడ్ల మీనా రాజు, సునీత భీమ్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా పూజల నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వడ్ల రాముడు మాట్లాడుతూ శ్రీ పెట్టలేశ్వర్ ఆలయంలో మోహన్ సెట్ దాత రూపంలో టేకు కర్రలు ఇవ్వడం వల్ల గర్భగుడిలో విఠలేశ్వర పాండురంగని కూర్చోబెట్టడానికి మంచి డిజైన్ తో తయారు చేసి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సప్త సందర్భంగా రోజుకో కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిరోజు ఉదయం మహారాజుకి భజనలు కీర్తనలు నిర్వహిస్తున్నామని ఆలయ నిర్వాహకులు తెలిపారు 15 జూన్ రోజున సమప్తి సందర్భంగా గ్రామంలో పల్లకి ఒరేయింపు నిర్వహిస్తామని ఈ కార్యక్రమం అనిరుద్ మహారాజ్ చే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కట్టు మోహన్ సెట్, నాగేష్ కట్టు, సంతోష్, కమ్మరి గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# "పర్యావరణాన్ని కాపాడుదాం -- స్టీల్ ప్లేట్లు వాడుదాం"

నందిపేట్‌లో స్టీల్ బ్యాంక్ ప్రారంభం.





**(ప్రజా జ్యోతి, నందిపేట్ )** నందిపేట్ మండల కేంద్రంలో ఆదివారం అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్, గ్రామ సర్పంచ్ ఎర్రం సిలిందర్ లింగం ఆధ్వర్యంలో గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దే దిశగా ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని మానేయాలని అవగాహన కల్పించే ఉద్దేశంతో "స్టీల్ బ్యాంక్"ను ప్రారంభించారు. సుమారు ఐదు వేల స్టీల్ ప్లేట్లు, గ్లాసులతో ఈ స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు తమ శుభకార్యాలకు వీటిని తీసుకెళ్లి వినియోగించిన అనంతరం తిరిగి అప్పగించే విధంగా ఏర్పాట్లు చేశారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి నష్టం కలుగుతుందని, క్యాన్సర్ వంటి వ్యాధులకు కూడా కారణమవుతుందని అవగాహన కల్పించారు. ప్రజలు ప్లాస్టిక్‌కు బదులుగా స్టీల్ వస్తువులు వినియోగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రామచందర్, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ మజరుద్దీన్, మాజీ ఎంపీటీసీ అహ్మద్ ఖాన్, సీనియర్ నాయకులు గుండప్ప శంకర్, నసీర్, అక్బర్, తమ్మల దేవేందర్, దినేష్, ప్లాట్ల శ్రీనివాస్, చింత శ్రీనివాస్, కంటం చిన్నయ్య, ఆధ్వాల లక్ష్మి, నాగ మల్లయ్య మాజీ ఎంపీటీసీ, దేవత లింగం, గ్రామ ప్రజలు, యువకులు,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నందిపేట్‌లో హృదయ విదారక ఘటన

పుట్టిన వెంటనే ఆడ శిశువును పొదల్లో వదిలేసిన గుర్తుతెలియని వ్యక్తులు.



**(ప్రజా జ్యోతి, నందిపేట్ )** నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రంలో ఆదివారం హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన ఓ ఆడ శిశువును గుర్తుతెలియని వ్యక్తులు గ్రామ శివారులోని చెట్ల పొదల్లో వదిలేసి వెళ్లడం స్థానికులను కలచివేసింది. ఉదయం సమయంలో ఆ ప్రాంతం గుండా వెళ్తున్న ఓ యువకుడు శిశువు ఏడుపు వినిపించడంతో అనుమానం వచ్చి అక్కడికి వెళ్లి చూడగా, పొదల్లో పడి ఉన్న నవజాత పసిపాప కనిపించింది. దీంతో వెంటనే స్పందించిన యువకుడు పసిపాపను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాడు. వైద్యులు శిశువుకు అత్యవసర చికిత్స అందించినప్పటికీ అప్పటికే పరిస్థితి విషమంగా ఉండటంతో పాప మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనతో స్థానికంగా విషాద వాతావరణం నెలకొంది. పుట్టిన వెంటనే కన్నబిడ్డను ఇలా వదిలేసి వెళ్లడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. శిశువును అక్కడ వదిలేసి వెళ్లిన వారు ఎవరు, ఏ పరిస్థితుల్లో ఈ ఘటన జరిగిందనే కోణంలో దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# గల్ఫ్ బాధితుడిచికిత్సకు ప్రభుత్వ భరోసా

**నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి:** స్వగ్రామంలో కల్తీ కల్లు (గుల్ఫారం) సేవించే అలవాటు వలన దుబాయిలో మానసిక అస్థిరతకు గురైన డిచ్ పల్లి మండలం మెంట్రాజ్ పల్లి గ్రామానికి చెందిన మొద్దు గంగాధర్ హైదరాబాద్ కు చేరిన తర్వాత మానసిక వైద్యం అందించడానికి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి చొరవతో ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గంగాధర్ ను స్వదేశానికి తెప్పించాలని, వచ్చిన తర్వాత డీ-అడిక్షన్ (వ్యసన విముక్తి) చికిత్స అందించాలని కోరుతూ అతని భార్య సుప్రియ ఈనెల 12న హైదరాబాద్ బేగంపేట ప్రజాభవన్ లో 'సీఎం స్టేట్ లెవల్ ప్రవాసీ ప్రజావాణి' లో వినతిపత్రం సమర్పించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి ఈ మేరకు జీఏడి ఎన్నారై సెల్ అధికారులకు లేఖ రాశారు. మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం, 2017 నిబంధనల ప్రకారం... మొద్దు గంగాధర్ ను హైదరాబాద్ లోని మానసిక ఆరోగ్య సంస్థలో చేర్చుకొని చికిత్స అందిస్తామని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ సూపరింటెండెంట్ ఈ నెల 22న ఎన్ఓసీ జారీ చేశారు. "రోగి ఆసుపత్రిలో చేరిన సమయంలో కుటుంబ సభ్యులు లేదా బంధువులు అతనితో ఉండి బాధ్యత వహించేందుకు సిద్ధంగా ఉంటే, మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం, 2017 లోని సెక్షన్ 86 ప్రకారం ఫ్యామిలీ వార్డులో చేర్చవచ్చు. కుటుంబ సభ్యులు క్లోజ్డ్ వార్డులో చేర్పించాలని కోరిన పక్షంలో, అందుకు అవసరమైన మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్ పొందాల్సి ఉంటుంది." అని ఆ ఉత్తర్వులో స్పష్టం చేశారు. కాగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి ప్రత్యేక చొరవ చూపడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# తెయూలో పీసీసీ చీఫ్ జన్మదిన వేడుక



**నిజామాబాద్ రూరల్, ప్రజాజ్యోతి:** తెలంగాణ యూనివర్సిటీలో పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకను పరిశోధక విద్యార్థి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి తినిపించుకున్నారు.
పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ యూనివర్సిటీ అభివృద్ధికి, యూనివర్సిటీని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చే విధంగా కృషి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అంబట నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 5 రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలి

**- రానున్న రోజుల్లో అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా ముందస్తు ప్రణాళికతో కొనుగోలు పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**







కామారెడ్డి ప్రతినిధి మే 24. (ప్రజాజ్యోతి) జిల్లాలోని వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాలతో పంటలు తడవకుండా కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ స్పష్టం చేశారు.ఆదివారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పలువురు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్, ఈ నెల 25 నుంచి నిర్వహించనున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక మహిళా సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. గోదాముల కొరత, లారీలు, హమాలీల సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని సూచించారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు వేగంగా అందేలా ట్యాబ్ ఎంట్రీలు, డేటా అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆదివారాల్లో కూడా చెల్లింపుల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెట్టే మధ్యవర్తులు, మిల్లర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను మోసం చేసే వారిని ఉపేక్షించబోమన్నారు. ఈ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేయడంతో పాటు రూ.45 వేల కోట్లకు పైగా చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంటల అవశేషాలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు నేల సారవంతత దెబ్బతింటుందని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్‌లో భాగంగా ఈ నెల 25 నుంచి 30 వరకు నిర్వహించే మహిళా సంక్షేమ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం విజయవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు.

కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ మరియు సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా సంక్షేమ వారోత్సవాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

నేటి నుండి మహిళా సాధికారిత కార్యక్రమాలు ప్రారంభం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా రేపటి నుండి మే 25 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా మహిళా సాధికారిత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రతా అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వివిధ శాఖల సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో మహిళల భద్రతపై అవగాహన, పోషణ కార్యక్రమాలు, అంగన్‌వాడీ సేవల బలోపేతం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, బాల్య వివాహాల నివారణ, మహిళల ఆరోగ్య పరీక్షలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాలు, మండలాలు, పట్టణ స్థాయిలో అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఏసిఎల్బి ఎన్‌వీ గిరి ఇంచార్జి, పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఎం శ్రీకాంత్, డిఆర్డిఓ దామోదర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి శివారులో ఘోర రోడ్డు ప్రమాదం







**గాంధారి, మే 24 (ప్రజాజ్యోతి )** గాంధారి మండలం మేడిపల్లి శివారులో ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన తల్లీకొడుకులు తీవ్రంగా గాయపడ్డారు. వేగంగా వచ్చిన కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికులు, 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపల్లి హనుమాన్ నాయక్ తండాకు చెందిన గంగాసింగ్ (35), అతని తల్లి యమున (50) ద్విచక్రవాహనంపై తండా నుంచి గాంధారి మార్కెట్‌కు వెళు _న్నారు. ఈ క్రమంలో మేడిపల్లి శివారు ప్రాంతానికి చేరుకోగానే కామారెడ్డి నుంచి బాన్సువాడ వైపు వేగంగా వెళ్తున్న కారు వారి బైక్‌ను బలంగా ఢీకొట్టింది.ఢీకొన్న తీవ్రతకు కారు, బైక్ రెండూ రోడ్డుపక్కనున్న డివైడర్‌ను దాటి లోతైన గుంతలోకి దూసుకెళ్లాయి. ఈ ప్రమాదంలో గంగాసింగ్‌కు కుడి తొడ ఎముకతో పాటు మోకాలి కింది భాగంలోని టిబియా, ఫిబులా ఎముకలు విరిగిపోయాయి. యమునకు క్లావికల్ ఎముక విరిగినట్లు 108 సిబ్బంది తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలతో ప్రమాదం తప్పింది.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 108 అత్యవసర సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించారు. ఈఆర్‌సీపీ డాక్టర్ శ్రీకాంత్ ఫోన్ ద్వారా సూచనలు అందించగా, బాధితుల బంధువు దౌలత్రామ్ అభ్యర్థన మేరకు ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా కామారెడ్డిలోని ప్రైవేట్ మెడికేర్ ఆసుపత్రికి తరలించేందుకు 108 ప్రోగ్రామ్ మేనేజర్ తిరుపతి ప్రత్యేక అనుమతి ఇచ్చారు.అనంతరం ఈఎంటీ కమలాకర్, పైలట్ గోవర్ధన్ రావు సమయస్ఫూర్తితో వ్యవహరించి క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కామారెడ్డి మెడికేర్ ఆసుపత్రికి తరలించారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

25 వసంతాల ఆత్మీయత





**రామారెడ్డి మే 25 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ హై స్కూల్ ఉన్నత పాఠశాల లో విద్యను అభ్యసించిన విద్యార్థులు రామారెడ్డి మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం కళ్యాణ మండపంలో 2000-01 సంవత్సరంకు చెందిన విద్యార్థులతో కార్యక్రమం మధురస్మృతులతో కళకళలాడింది.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కన్నుల పండువగా జరిగింది. దాదాపు 25 సంవత్సరాల తర్వాత పదవ తరగతి చదివిన విద్యార్థులు, గురువులు,ఒకే వేదిక పై కలవడంతో ఆనందంతో ఉత్సాహంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఈ వేడుక కోసం ప్రత్యేకంగా తరలివచ్చి, చిన్ననాటి స్నేహితులతో ముచ్చట్లు, మధురానుభూతులను పంచుకున్నారు.వారు, "గురువుల సమక్షంలో మళ్ళీ కలవడం అద్భుతమైన అనుభూతి. మా ఎదుగుదలకు పునాది వేసిన పాఠశాలను, గురువులను ఎప్పటికీ మరవలేము" అని భావోద్వేగంతో తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మధుకర్ , గంగారాజం, బైరయ్య, యాదగిరి, నారాయణ లు ఆనందంతో ఆనాటి జ్ఞాపకాలను అనుభూతులను నెమరేసుకోవడం జరిగింది. విద్య అనేది ఎప్పటికీ తరగనిది అదేవిధంగా ఎప్పుడూ నేర్చుకునేది. మన పిల్లలను కూడా మంచి ఎదుగుదలకు మంచి విద్యను అందించే విధంగా పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాలని ఉపాధ్యాయులు పలు సూచనలు చేయడం జరిగింది. తదుపరి ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానించి, జ్ఞాపకాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భూపతి శ్రీనివాస్, ఆకుల లింబ గౌడ్, దుర్గాప్రసాద్, బాలేష్, రమేష్ రెడ్డి, కాటం రాజేందర్, నల్ల రాజు, వెంకటస్వామి, వద్దే రవి, వడ్ల సంజీవ్, భాస్కర్, రమేష్ రెడ్డి తదితర యువతి యువకులు, పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సదర్ సంగం నూతన కార్యవర్గం ఎన్నిక






**రామారెడ్డి మే 24 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండల మున్నూరు కాపు సంఘ సభ్యులు నూతన సదర్ సంఘం కార్యవర్గాన్ని పురిమి శెట్టి మున్నూరు కాపు సంఘ భవనంలో ఆదివారం జరిగిన 14 బెడలా జనరల్ బాడీ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్నూరు సదర్ సంఘం అధ్యక్షులు గా తోటరాములు, కార్యదర్శిగా బాల్దేవ్ రాజు, గౌరవ అధ్యక్షులుగా పోగుల దశరథ్,ఉపాధ్యక్షులుగా లచ్చనోళ్ల భూమయ్య,బండి శ్రీనివాస్,కోశాధికారిగా కొట్టె లింబాద్రి,జాయింట్ సెక్రెటరీగా కడెం శివ ప్రసాద్,కార్యవర్గ సభ్యులుగా గాండ్ల రమేష్,పైడాకుల శంకర్,బీపేట రాములు,అర్గొండ రవి,నేరెళ్ల లింబాద్రి,బాలకొల్లా చిన్న బాలయ్య,బీపేట రాములు,లక్కకుల నడిపి రాజయ్య, సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షులు మాట్లాడుతూ మాజీ సంఘ సభ్యులను కలుపుకొని సంఘం యొక్క అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు,కుల సభ్యులందరికీ తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతా భావంతో సేవ చేస్తానని తెలిపారు.

# 18 ఏళ్ల తర్వాత కలిసిన చిన్ననాటి మిత్రులు

గాంధారిలో గురుకుల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గాంధారి, మే 24(ప్రజాజ్యోతి )** చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ 18 ఏళ్ల తర్వాత బాల్య మిత్రులు ఒక్కచోట చేరి సందడి చేశారు. గాంధారి మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల 2007-08 విద్యాసంవత్సరం పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.దీర్ఘకాలం తర్వాత మిత్రులంతా ఒకే వేదికపై కలుసుకోవడంతో ఆనందోత్సాహాలు వ్యక్తమయ్యాయి. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ కుటుంబ, ఉద్యోగ విశేషాలను పంచుకున్నారు. పాఠశాల రోజుల్లో చేసిన అల్లర్లు, గురువుల బోధనలు గుర్తుచేసుకుంటూ పాత జ్ఞాపకాల్లో మునిగిపోయారు.భవిష్యత్తులో తమ బ్యాచ్‌లో ఎవరికైనా కష్టం వచ్చినా అందరం కలిసికట్టుగా అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. స్నేహ బంధాన్ని ఎప్పటికీ కొనసాగిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు.౦

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**రుద్రూర్,మే 24(ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండలంలోని అంబం (ఆర్) గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆదివారం గ్రామానికి చెందిన బుద్దే బలవ్వ అంత్యక్రియల కోసం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ మిత్రబృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరడపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాల మహోత్సవం






**దప్పు సప్పుల మోతలతో మారుమోగిన గ్రామం**

**భక్తి పారవశ్యంలో బోనాల ఊరేగింపులు**

**మహిళల కోలాహలం.. యువత నృత్యాలు**

**గ్రామమంతా పండుగ శోభ**

**సంప్రదాయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన పోచమ్మ తల్లి బోనాల వేడుక**

**కామారెడ్డి ప్రతినిధి , మే 24 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కరడపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం అత్యంత ఘనంగా, అంగరంగ వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని ప్రతి ఇంటా భక్తి గీతాలు వినిపించాయి. గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు రంగురంగుల చీరలు ధరించి సంప్రదాయ బోనాలను తలపై మోసుకుంటూ గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బోనాలపై పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించి అమ్మవారికి సమర్పించారు. మహిళలు భక్తి గీతాలు ఆలపిస్తూ బోనాలు తీసుకురావడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

దప్పు సప్పుల మోతలతో యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. సంప్రదాయ కళారూపాలను ప్రదర్శిస్తూ యువత గ్రామ ప్రజలను అలరించారు. చిన్నారులు కూడా సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకకు మరింత శోభ తీసుకొచ్చారు. గ్రామ వీధులన్నీ భక్తులతో కిక్కిరిసిపోయి పండుగ శోభను తలపించాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. గ్రామ ప్రజల ఐక్యత, భక్తి భావానికి ఈ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామంలో సుఖశాంతులు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని పోచమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. పండుగను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. విద్యుత్ దీపాలతో గ్రామ వీధులు మెరిసిపోయాయి. గ్రామ యువత ఆధ్వర్యంలో భక్తులకు తాగునీరు, ప్రసాదాల పంపిణీ వంటి ఏర్పాట్లు చేశారు. మహిళలు ప్రత్యేక హారతులు ఇచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, యువకులు, మహిళలు, పెద్దలు, గ్రామ ప్రముఖులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కరడపల్లి గ్రామంలో నిర్వహించిన పోచమ్మ బోనాల మహోత్సవం స్థానికంగా విశేష ఆకర్షణగా నిలిచి భక్తి, సంప్రదాయాల సమ్మేళనంగా మారింది.

# ధాన్యం కొనుగోళ్లలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం



**ధర్మారం :** రాష్ట్ర ప్రభుత్వం ఈ యాసంగి సీజన్లో రైతులు పండించిన వరి, మక్క ఇతర ధాన్యం కొనుగోలులో పూర్తిగా విఫలమైందని రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని కరీంనగర్-రాయపట్నం రహదారిపై ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై నిరసిస్తూ రైతులకు మద్దతు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. వరి ధాన్యం రోడ్డుమీద పోసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోయాయి. ఈ ఆందోళన కార్యక్రమానికి హాజరైన ఈశ్వర్ మాట్లాడుతూ గతంలో మాజీ సీఎం కేసీఆర్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామని ఆయన గుర్తు చేశారు. తాను సైతం ధర్మపురి నియోజకవర్గంలో తిరిగి కొనుగోలు కేంద్రాలలో పర్యటించి రైతులకు వారికి అన్ని విధాలుగా అండగా నిలబడి ధాన్యం కొనుగోలు చేయించామని అన్నారు. కానీ ఈ సారి మాత్రం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో పూర్తిగా విఫలమైనట్లు ఆయన ధ్వజమెత్తారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 15 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి కాగా ఇప్పటివరకు సగం ధాన్యం కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన చెప్పుకొచ్చారు. జగిత్యాల జిల్లాకు ఇన్చార్జిగా ఉన్న మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిగా వైఫల్యం చెందినట్లు ఈశ్వర్ ఆరోపించారు. క్వింటాల్ ధాన్యం తూకంలో 7-8 కిలోల తరుగు తీయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు ఆయన ఆరోపించారు. ఒక్కో లారీ లోడ్ కు రైతులు సుమారు రూ. 8 వేలు నష్టపోతున్నారని ఆయన ఆరోపించారు. గతంలో తమ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతీ చిన్నదానికి రైతులను పక్కదారి పట్టించి లక్ష్మణ్ కుమార్ ఆందోళన చేసిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ధాన్యం కటింగ్ వచ్చిన సొమ్ము ఏమవుతుందని ఆ రోజు లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారని అదే ఇప్పుడు కటింగ్ అవుతున్న సొమ్ము లక్ష్మణ్ కుమార్ జేబులోకి వెళుతుందా.. అని ఈశ్వర్ ప్రశ్నించారు. రైతులకు జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల విషయంలో తీవ్రమైన జాప్యం జరిగి రైతులకు నష్టం వాటిలోతున్నది వాస్తవమే కానీ జగిత్యాల జిల్లాలో మాత్రం కటింగ్ పేరా విపరీతమైన దోపిడీ జరుగుతుందని ఆ విషయం కొనుగోలు కేంద్రాలకు లక్ష్మణ్ కుమార్ వచ్చి పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయని ఆయన వివరించారు. ఇంట్లో ఉండి అంతా బాగానే ఉందని ప్రకటించే లక్ష్మణ్ కుమార్ కు దాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి అవగాహన లేదని ఆయన ఎద్దేవా చేశారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు జరుగుతున్న విషయాన్ని తాను నిరూపించడానికి సిద్ధంగా ఉన్నానని కేంద్రాలకు వచ్చే దమ్ము ధైర్యం లక్ష్మణ్ కుమార్ కు ఉందా అని ఈశ్వర్ సవాల్ విసిరారు. మాటిమాటికి ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుడిలో తడి బట్టలతో స్నానం చేస్తానని ప్రకటించే లక్ష్మణ్ కుమార్ ఒక్కసారి కొనుగోలు కేంద్రాలకు వచ్చి రైతులకు జరుగుతున్న నష్టం తెలుసుకోవాలని ఆయన సూచించారు. కేవలం కాన్వాయ్ ముందు నాలుగు కార్లు, వెనుక నాలుగు కార్లతో లక్ష్మణ్ కుమార్ ఒకవైపు, అతడిని అనుసరిస్తున్న కార్యకర్తలు మాత్రమే ఆనందంగా ఉన్నారని, రైతులు మాత్రం ఆనందంగా లేరని ఆయన పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చేయని వాగ్దానం లేదని, ఆడని అబద్ధం లేదని అబద్దానికి కేరాఫ్ లక్ష్మణ్ కుమార్ అని ఈశ్వర్ ధ్వజమెత్తారు. హైదరాబాద్ లో సెటిల్మెంట్లు చేయడం ముఖ్యం కాదని ఇక్కడే రైతుల కష్టాలు తీర్చడంలో శ్రద్ధ వహించాలని ఆయన లక్ష్మణ్ కుమార్ కు హితవు పలికారు. వర్షాలు వస్తే కేంద్రాలలో కొనుగోలు చేయకుండా ఉన్న ధాన్యం తడిసి రైతులకు తీవ్ర నష్టం వాటి అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు . ఇప్పటికే ఎంతోమంది రైతులు దాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ధాన్యాన్ని ఆగ్రహంతో కాల్చి వేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో రైతులు తెచ్చిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేసి చిత్తశుద్ధిని చాటాలని లేనిపక్షంలో రైతుల పక్షాన ఉండి ధాన్యం కొనుగోలు చేసేదాకా పోరాటం చేస్తామని ఈశ్వర్ స్పష్టం చేశారు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరైన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. గ్రామాలలో ఏమి అభివృద్ధి చేశావని నీ కార్యకర్తలతో రీల్స్ చేయిస్తున్నవని ఆయన ప్రశ్నించారు. గ్రామాలలో చేసిన అభివృద్ధి ఏమీ లేకపోవడంతో ప్రజల మధ్య నుంచి లక్ష్మణ్ కుమార్ తప్పించుకొని తిరుగుతున్నాడని ఈశ్వర్ ఆరోపించారు. ఇకనైనా లక్ష్మణ్ కుమార్ అబద్ధపు మాటలు మాయ మాటలు చెప్పడం మానుకోవాలని ఈశ్వర్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, పార్టీ తాజా మాజీ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, వివిధ గ్రామాల సర్పంచులు మోతే కనకయ్య, మంద శ్రీనివాస్, ధర్మారం మాజీ ఉపసర్పంచ్ ఆవుల లత, పార్టీ నాయకులు పూస్కురు రామారావు, పాకాల రాజయ్య, తుమ్మల రాంబాబు, మిట్ట తిరుపతి, నాడెం శ్రీనివాస్, నేరెళ్ల చిన్న లచ్చయ్య, కూరపాటి శ్రీనివాస్, ఎగ్గేల స్వామి, దొనికేని తిరుపతి, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, రెడపాక శ్రీనివాస్, దేవి రాజేందర్, ఆవుల సత్యం, బద్దం రవీందర్ రెడ్డి, దేవి రాజారాం, గంధం తిరుపతి, నార ప్రేమ్ సాగర్, సంకసాని సతీష్ రెడ్డి ,గుజ్జేటి కనకలక్ష్మి, దేవి రేణుక ,మార్క సంధ్య , సంధినేని కొమురయ్య, జనగామ అంజయ్య, పంజాల శ్రీనివాస్, బొడ్డు రాములు, సత్తయ్య, ఎండి రహీం, బొడ్డు రమేష్, బొలిశెట్టి సుధాకర్, బరుపటి చిలుకయ్య, గాండ్ల నరసయ్య, బండి సురేష్, పల్లె అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ పేరిట అక్రమ దందా!

**మంచిర్యాల :** చెరువుల పునరుద్ధరణకు ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ 2.0 పథకం మంచిర్యాల జిల్లాలో అక్రమార్కులకు వరంగా మారింది. మంచిర్యాల జిల్లాలో ఏడు చెరువులు, ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు చెరువులను ఎంపిక చేయగా, నస్పూర్ పెద్ద చెరువులో ఎలాంటి వర్క్ ఆర్డర్లు లేకుండానే పనులు చేపట్టడం విమర్శలకు తావిస్తున్నది.

**అక్రమాలకు తెరలేపిన సబ్ కాంట్రాక్టర్**

రాష్ట్రవ్యాప్తంగా 43 చెరువుల పునరుద్ధరణకు అమృత్ 2.0 కింద నిధులు మంజూరయ్యాయి. మొత్తం పనులన్నీ సీఎం రేవంత్‌రెడ్డి బంధువుల కంపెనీకే అప్పగించినట్లు తెలుస్తున్నది. ఆ కంపెనీ మంచిర్యాల జిల్లా లో చేస్తున్న పనులను సబ్ కాంట్రాక్టర్లకు అప్పగించింది. ఈ క్రమంలో మంచిర్యాల జిల్లాలో న స్పూర్ పెద్ద చెరువు పునరుద్ధరణ పనులను దక్కించుకున్న ఓ సబ్ కాంట్రాక్టర్ అక్రమాలకు తెరలేపారు. రూ.3.14 కోట్లతో చేపట్టిన పనుల్లో చెరువు కట్ట బలోపేతానికి సంబంధించి మట్టి ప నులు ఇటీవల చేపట్టారు. చెరువు కట్టలో 765 మీటర్లను ఎంపిక చేసుకొని పనులు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు చెరువులోని మట్టి తీసి కట్టకు పోసి, దాన్ని బలోపేతం చేయాలి. ఇందుకు సంబంధించి కట్టకు మట్టి పోసే పనులు దాదాపు 10 రోజుల క్రితమే పూర్తయ్యాయి. కానీ, సబ్ కాంట్రాక్టర్ అమృత్ 2.0 పనుల పేరుతో చెరువులోని మట్టి తీసి బహిరంగ మార్కెట్‌కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. అర్ధరాత్రి 10 గంటలకు మొదలుపెట్టి ఉదయం 3 గంటల దాకా పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టిని చెరువు బయటికి తెచ్చి పక్కనే ఉన్న ఓ వెంచర్‌లో డంప్ చేస్తున్నాడు. అక్కడి నుంచి రోజూ తెల్లవారుజామునే లారీల్లో ఆ మట్టిని బహిరంగ మార్కెట్‌లోకి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దాదాపు 10 రోజులుగా యథేచ్ఛగా ఇలా మట్టి అక్రమ రవాణా జరుగుతున్నా... అడిగే

## ప్రతీ ఒక్కరూ సభ్యత్వ నమోదులో భాగస్వామి కావాలి..

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**హుజూరాబాద్ :** సభ్యత్వ నమోదులో ప్రతీ ఒక్కరూ భాగస్వామి కావాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచించారు. హుజురాబాద్ పట్టణంలోని కేసీ క్యాంప్ కార్యాలయంలో ఆయన ముఖ్య కార్యకర్తలతో సభ్యత్వ నమోదుపై ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతీ గ్రామం, ప్రతీ బూత్ స్థాయికి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో బీఆర్ఎస్‌పై ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో హుజురాబాద్ మండలం, జమ్మికుంట మండలం, కమలాపూర్ మండలం, వీణవంక మండలం, ఇల్లంతకుంట మండలం, హుజురాబాద్ పట్టణ, జమ్మికుంట పట్టణానికి చెందిన పార్టీ సమన్వయ కమిటీ పాల్గొన్నారు.

## జాఫర్‌ఖాన్‌పేటలో భారీ అగ్నిప్రమాదం..

## గ్రామస్తుల అప్రమత్తతో తప్పిన పెనుప్రమాదం




**కాల్వశ్రీరాంపూర్ :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని జాఫర్‌ఖాన్‌పేటలో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామ శివారులోని పంట పొలాల్లో కొయ్యకాలుకు మంట పెట్టడంతో భారీగా మంటలు చెలరేగి వరి పొలాలంతా వ్యాపించాయి. సమీపంలో ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంవైపు, గ్రామ సమీపంలో ఉన్న ఇండ్లవైపు భారీ గా మంటలు చెలరేగాయి. దీంతో సర్పంచ్ యాదగిరి జ్యోత్స్న శ్రీనివాస్ తో పాటు గ్రామస్తులు తేరుకొని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. అటువైపు ఫైర్ ఇంజన్‌కు సమాచారమిచ్చారు. రెండు ఫైర్ ఇంజన్లతో పాటు గ్రామస్తులు, చుట్టుపక్కల ఉండి మంటలను అదుపులోకి తెచ్చారు. మరోవైపు ట్రాక్టర్ల సహాయంతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం చుట్టు మట్టి కుప్పలు పోసి మంటలు రాకుండా చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో పలువురు రైతులకు చెందిన వరి కొయ్యకాలుతో పాటు, విద్యుత్ వైర్లు, పైపులు, మోటార్లు మంటల్లో కాలి బూడిదయ్యాయి. ఈరవేన లస్మమ్మ కు చెందిన పూరి గుడిసెకు నిప్పంటుకుంది. వెంటనే మంటలను ఆర్పివేయడంతో పాక్షికంగా దగ్ధమైంది. రూ.లక్షల్లో ఆస్థినష్టం జరిగినట్లు గ్రామస్తులు వాపోయారు. వరికొయ్యకాలుకు నిప్పంటించిన వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ జ్యోత్స్న శ్రీనివాస్, గ్రామస్థులు కోరుతున్నారు.

## గీత కార్మికులకు నష్టపరిహారం

## చెల్లించాలి కొప్పుల : ఈశ్వర్



**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో తాటి వనాలు కాలిపోయిన నేపథ్యంలో గీత కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం ధర్మారం శివారులోని సలాంద్రి సమీపాన ఉన్న తాటి వనాలు అగ్ని ప్రమాదంలో ఆహుతయ్యాయి. విషయం తెలుసుకున్న ఈశ్వర్ ఆదివారం కాలిన తాటి వనాలను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 ఎకరాలలోని తాటివనాలు అగ్ని ప్రమాదంలో కాలిపోవడం బాధాకరమన్నారు. తాటి వనాలు కాలిపోవడంతోస్థానిక గీత కార్మికులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు తగిన పరిహారం అందజేసి కాలిపోయిన తాటి వనాల స్థానంలో కొత్త వనాలను పెంచాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గీత కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉందని మాజీ సీఎం కేసీఆర్ 5 కోట్ల తాటివనాలను పెంచారని ఈశ్వర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ వెంట నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, పార్టీ ధర్మారం పట్టణ తాజా మాజీ అధ్యక్షుడు తుమ్మల రాంబాబు, నాడెం శ్రీనివాస్, గాజుల రాజు, ఆవుల లత, కాంపల్లి అపర్ణ, గుజ్జేటి కనక లక్ష్మి, మార్క సంధ్య తదితరులు పాల్గొన్నారు.